క్లుప్తంగా...

15 నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు



దుర్గాభవానీ మాత ఆలయం

మైలార్‌దేవ్‌పల్లి: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలి పురం సాయికాలనీలో కొలువై ఉన్న దుర్గాభవానీమాత దేవాలయంలో ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మామిడి శెట్టి యాదగిరి తెలిపారు. 23న శమిపూజ విజయదశమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఖాళీ

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆర్ అండ్ బీ శాఖ శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేయించి తమ ఆధీనంలోకి తీసుకుంది. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించింది. రాజేంద్రనగర్ ఏజీ వర్సిటీ ప్రధాన రహదారిపై గతంలో ఈ క్యాంపు కార్యాలయాన్ని నిర్మించారు. ఎమ్మెల్యే ఈ క్యాంపు కార్యాలయంలో సమావేశాలు, సమీక్షలు నిర్వహించేవారు.

ఏజీ వర్సిటీలో 'నా భూమి-నాదేశం'



ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నా భూమి-నాదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ నరేంద్రరెడ్డి జాతీయ సేవా పథకం అధికారులు, వలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో వలస కార్మికుడు మృతి

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదవశాత్తు వలస కార్మికుడు మృతిచెందాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్‌కరన్(26) ఎయిర్‌పోర్టులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఓ భవనంపై పనిచేస్తుండగా కిందపడ్డాడు. స్థానికులు వెంటనే పట్టణంలోని లిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడే మృతిచెందాడు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మృతిచెందాడని మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

కుళ్లిన మృతదేహం లభ్యం

మణికొండ: ఆగి ఉన్న డీసీఎం వాహనంలో కుళ్లిన మృతదేహం లభించిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగు చూసింది. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని నిస్సార్ హోటల్ వెనకవైపు ఆగి ఉన్న డీసీఎంలో దుర్వాసన వస్తోందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో అక్కడకు వెళ్లి చూడగా అందులో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. నాలుగు రోజుల క్రితం అతను మృతి చెందటంతో మృతదేహం కుళ్లిపోయింది. అతని వాలకం చూస్తుంటే అతను అడుక్కునే వ్యక్తిగా ఉన్నాడని, కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు.

ప్రకటన

తేది: 13-10-2023

నా క్లయింట్లు శ్రీమతి స్వప్న తివారి భర్త బాలాజీ ప్రసాద్ తివారి మరియు శ్రీమతి పూజ తివారి భర్త హనుమాన్ ప్రసాద్ తివారి వారు తదుపరి కొనుగోలుదారు ఆస్తి అనగా రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మండలం, వట్టినాగులపల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 35లోని విస్తీర్ణం ఎ. 3.15 గుంటలు మరియు సర్వే నం. 36లో విస్తీర్ణం ఎ. 3.15 గుంటలు, మొత్తం ఎ. 6.30 గుంటల విస్తీర్ణం గల భూమిని విభజించాలని కోరుతూ వారి తల్లి మరియు సోదరులు 1) శ్రీమతి ఉమ దూబె, 2) పవన్ ప్రసాద్ దూబె, 3) అమిత్ ప్రసాద్ దూబె మరియు 4) శ్రీ ఎ. రఘురామ్ పై ఎల్.బి.నగర్ వద్ద అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి, రంగారెడ్డి జిల్లా వారి సమక్షంలో O.S. No. 698 ఆఫ్ 2023 లో ఒక దావా దాఖలు చేసారని మరియు సదరు దావాలో మూడవ పార్టీలకు పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుట నుండి ప్రతివాదులను నిరోధిస్తూ I.A. No. 1050 ఆఫ్ 2023 ను కూడా నా క్లయింట్లు దాఖలు చేసారని మరియు గౌరవనీయ న్యాయస్థానం వారు ఏ రూపంలోను పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుట నుండి పైన తెలిపిన సదరు ప్రతివాదులను నిరోధిస్తూ నా క్లయింట్ల పక్షాన మధ్యంతర నిషేధ ఉత్తర్వును మంజూరు చేసారని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అందువలన, పైన తెలిపిన సదరు ఆస్తిని కొనుగోలు చేయరాదని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు ఈ నోటీసును ఖాతరు చేయకుండా ఎవరైనా వ్యక్తులు ముందుకు కొనసాగితే వారు తమ స్వంత నష్టపూచీలకు వారే బాధ్యులవుతారు మరియు సదరు అమ్మకం లావాదేవీ చెల్లనేరదు మరియు వారిపై తగిన సివిల్ మరియు క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేపట్టబడును.

Sd/- కె. చంద్రశేఖర్ రావు
అడ్వకేట్
#8-4-367/355, వినాయక్ రావు నగర్, బోరబండ, హైదరాబాద్-500018. ఫోన్: 9440048250

పెరిగిన ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

జంగ్ 2023 తెలంగాణ

రాజేంద్రనగర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మల్లయ్య

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ బూత్‌లను రిటర్నింగ్ అధికారి మల్లయ్య అధికారులతో కలిసి శుక్రవారం తనిఖీలు చేశారు. పోలింగ్ బూత్‌లలో విద్యుత్, మంచినీరు, బాత్‌రూమ్‌లు తదితర కనీస సౌకర్యాలను పరిశీలించారు. బూత్‌ల వద్ద వికలాంగులకు ర్యాంప్‌లు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో మొత్తంలో 535 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. వీటిలో కొత్తగా 94 బూత్‌లను ప్రస్తుతం పెరిగిన ఓటర్లకు అనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చెక్ పోస్టుల పరిశీలన

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టులను శుక్రవారం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మల్లయ్య పరిశీలించారు. రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారులపై చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్టుల ద్వారా తనిఖీలు చేపడుతున్నారు. ప్రతి చెక్‌పోస్టులో ఓ పోలీసు అధికారి, నలుగురు సహాయ సిబ్బందిని నియమించారు. వీరు అనుమానం ఉన్న వాహనాలను ఆపి తనిఖీలు చేపడుతున్నారు. శుక్రవారం ఉదయం ఈ చెక్‌పోస్టులను తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి మల్లయ్య పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి మల్లయ్య



చెక్‌పోస్టు వద్ద నమోదు పుస్తకాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఓ

కోడిగుడ్డు మాంసాహారం కాదు..శాఖాహారమే..

పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి రవీందర్‌రెడ్డి

ఏజీవర్సిటీ: కోడి గుడ్డు మాంసాహారం కాదని శాఖ ఆహారమే అని.. ఇందులో జీవకణం ఉండదు కాబట్టి దీనిని శాఖాహారంగానే భావించాలని పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పశువైద్య విశ్వవిద్యాలయంలో ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం అధికారులు, ప్రొఫెసర్లు గుడ్డు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ కోడిగుడ్డుని ప్రతి రోజు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏకాంబరం, మహీందర్, మాధురీ, సాయిరెడ్డి, శ్రీలత, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీన్

ఈ బైక్ షోరూం ప్రారంభించిన హోం మంత్రి



అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్ పరిధిలోని నలందనగర్‌లో స్టార్ ఎంటర్ ప్రైజెస్ ఈ బైక్ షోరూమ్‌ను రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. నిర్వాహకులు అరవింద్, మంతటి నర్సింగ్ పాల్గొన్నారు.

ఎంజీఐటీలో ఏకలవ్య క్రీడలు ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి

మణికొండ: గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో అంతర్ ఇంజనీరింగ్ కళాశాలల క్రీడోత్సవం ఏకలవ్య-2023 క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డిల మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడల్లోను విద్యార్థులు రాణించాలన్నారు. ఈ క్రీడా పోటీలలో క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, త్రోబాల్‌లు ఉంటాయని, 50కి పైగా ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఇందులో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్‌లు డాక్టర్ యాదయ్య, హిమబిందు, రామకృష్ణాచారిలు పాల్గొన్నారు.

లగ్జరీ డిజైన్ ఫెస్టివల్ ప్రారంభం

మాదాపూర్: మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న లగ్జరీ డిజైన్ ఫెస్టివల్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ సెక్రటరీ జయేశ్‌రంజన్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఇంటీరియర్, లైఫ్‌స్టైల్ బ్రాండ్‌లు, డిజైనర్లు, ఆర్కిటెక్‌లు, ప్రాపర్టీ యజమానులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పింకి రెడ్డి, క్రెడాయి, జాతీయ సెక్రటరీ జి.రాంరెడ్డి, ఆర్కిటెక్ పాన్నిఆస్కార్, అలేఖ్య హోమ్స్ శ్రీనాథ కక్ర పాల్గొన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మను తయారు చేస్తున్న బాలికలు



బతుకమ్మ ఆటలు ఆడుతున్న బాలికలు

శంషాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ భవాని, అధ్యాపకులు సంగీత, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో శుక్రవారం విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి పాటలు పాడుతు, ఆటలు ఆడుతూ నిరసనలు తెలిపారు. 10 రోజులుగా నిరసనలు ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం మనసు కరగడం లేదని ప్రభుత్వం దిగివచ్చే విదంగా చూడాలని బతుకమ్మను వేడుకున్నారు.



అత్తాపూర్‌లోని ఎడిఫై వరల్డ్ స్కూల్‌లో..



పార్కు స్థలం కబ్జా

అత్తాపూర్: ఆఫీసర్స్ కాలనీలో పార్కు స్థలం కబ్జా అవుతోంది. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదునుగా భావిస్తున్న అక్రమార్కులు స్థలం కనిపిస్తే కబ్జా చేస్తున్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో గతంలో విశాలమైన పార్కు స్థలం ఉండేది. దక్షిణం వైపు రోడ్డు ఉంది. మిగతా వైపులా ప్రైవేటు స్థలాలున్నాయి. జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో రోడ్డుపై వైపు వదిలేసిన దర్జాగా పార్కు స్థలాన్ని కబ్జా చేశారు. ఏ విధంగా రోడ్డు సైడ్ రక్షణ గోడను సైతం కూల్చివేశారు. దీంతో పాటు గేటును కూడా అక్రమార్కులు తొలగించారు. ప్రస్తుతం పార్కు ఒక చీలికగా మారింది. జీహెచ్‌ఎంసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. కాగా ఆఫీసర్స్ కాలనీలోని పార్కు స్థలం విషయమై ప్లానింగ్ ఏసీపీ కృష్ణమోహన్‌ను వివరణ అడిగేందుకు పలుమార్లు ఫోన్‌లో ప్రయత్నించగా... ఆయన ఏ మాత్రం స్పందించలేదు.



సీబీఐటీలో ముగిసిన గూగుల్ క్లౌడ్ సదస్సు



గూగుల్ క్లౌడ్ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

మణికొండ: గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాలలో గత ఐదు రోజులుగా నిర్వహించిన గూగుల్ క్లౌడ్ జామ్ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీవీ నర్సింహులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనం, ఎదుగుదలకు రాబోయే రోజుల్లో ఇలాంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి రాదమణ దుగ్యాల, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ జి.షణ్ముఖరామ, డాక్టర్ టి. ప్రతిమ, విద్యార్థులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలను నరికి రోడ్డుపైనే వదిలేస్తున్నారు





హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై నరికి వేసిన చెట్ల కొమ్మలు

బండ్లగూడ: అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు అడ్డుగా వస్తున్నాయనే సాకుతో అధికారులు ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను నరికి వేస్తున్నారు. ఈ చెట్ల కొమ్మలను నరికి వేసి రహదారులపైనే వదిలి వేస్తున్నారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి ఇరువైపులతో పాటు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో చెట్ల కొమ్మల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ఈ నరికి వేసిన చెట్ల కొమ్మలను రోడ్లపైనే వదిలి వేయడంతో స్థానిక వాహనాదారులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



స్నాతకోత్సాహం

అపోలో హాస్పిటల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టర్ పట్టాను అందుకున్న పాల్మాకుల యువకుడు డాక్టర్ జై దీప్ సాయితో కుటుంబసభ్యులు



బతుకమ్మ ఉత్సవాలు



గచ్చిబౌలి: కొండాపూర్‌లోని సంస్కృతి హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. నరకాసుర వధను విద్యార్థుల కళ్లకు కట్టినట్లు చూపించారు. అనంతరం బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, డైరెక్టర్లు భవాని, భార్గవి, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, సుబ్బలక్ష్మీ పాల్గొన్నారు.

అలరించిన భరతనాట్య ప్రదర్శన



మాదాపూర్: చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని శిల్పారామం ప్రత్యేక అధికారి జి.కిషన్‌రావు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆలిండియా శారీమేళ, బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆయన అధికారులతో కలసి ప్రారంభించారు. పోచంపల్లి, మంగళగిరి, గద్వాల్, గొల్లభామ, మైసూర్ సిల్క్, ధర్మవరం, కలంకారి, కాశ్మీరి సిల్క్, పెయింటింగ్ చీరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా వర్ణ ఆర్ట్స్ అకాడమీ గురువు స్మితామాధవ్, భార్గవి శిష్యబృందం భరతనాట్య ప్రదర్శన సందర్శకులను అలరించింది.

కార్వాన్‌లో హ్యాట్రిక్ విజయంపై మజ్లిస్ గురి

గోల్కొండ: కార్వాన్‌లో మజ్లిస్ హ్యాట్రిక్ విజయంపై గురిపెట్టింది. నగరంలో మజ్లిస్‌కు గట్టిపట్టున్న నియోజకవర్గాల్లో కార్వాన్ ఒకటి. ఎన్నికల ప్రకటన వెలువడక ముందు నుంచే ఆ పార్టీ కార్వాన్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ప్రతి నిత్యం పాదయాత్రలు చేస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. మజ్లిస్ చేసిన పనులను వివరిస్తూ మజ్లిస్ ప్రజల పార్టీ అంటూ ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కుల సంఘాల వారితో మజ్లిస్ వారు సమావేశాలు నిర్వహిస్తూ పకడ్బందీగా ఓటర్లపై తమ పట్టు జారకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ నియోజకవర్గంలో 1999 సంవత్సరం వరకు బీజేపీ గెలుస్తూ వచ్చింది. అప్పటి ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి మూడు దఫాలుగా కార్వాన్ నుంచి విజయం సాధించారు. 1999లో అప్పట్లో బీజేపీలో యువ నాయకుడిగా ఉన్న ఇప్పటి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అయితే అప్పట్లో ఆయన విజయం సాధించలేకపోయారు. ఆ ఎన్నికల తర్వాత వరుసగా మజ్లిస్ మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించింది. 4వ సారి కూడా ప్రస్తుత ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ గెలుపొంది గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆయన గెలిచారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన దాదాపు 48 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230

క్లుప్తంగా...

15 నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు



దుర్గాభవానీ మాత ఆలయం

మైలార్‌దేవ్‌పల్లి: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలి పురం సాయికాలనీలో కొలువై ఉన్న దుర్గాభవానీమాత దేవాలయంలో ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మామిడి శెట్టి యాదగిరి తెలిపారు. 23న శమిపూజ విజయదశమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఖాళీ

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆర్ అండ్ బీ శాఖ శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేయించి తమ ఆధీనంలోకి తీసుకుంది. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించింది. రాజేంద్రనగర్ ఏజీ వర్సిటీ ప్రధాన రహదారిపై గతంలో ఈ క్యాంపు కార్యాలయాన్ని నిర్మించారు. ఎమ్మెల్యే ఈ క్యాంపు కార్యాలయంలో సమావేశాలు, సమీక్షలు నిర్వహించేవారు.

ఏజీ వర్సిటీలో 'నా భూమి-నాదేశం'



ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నా భూమి-నాదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ నరేంద్రరెడ్డి జాతీయ సేవా పథకం అధికారులు, వలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో వలస కార్మికుడు మృతి

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదవశాత్తు వలస కార్మికుడు మృతిచెందాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్‌కరన్(26) ఎయిర్‌పోర్టులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఓ భవనంపై పనిచేస్తుండగా కిందపడ్డాడు. స్థానికులు వెంటనే పట్టణంలోని లిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడే మృతిచెందాడు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మృతిచెందాడని మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

కుళ్లిన మృతదేహం లభ్యం

మణికొండ: ఆగి ఉన్న డీసీఎం వాహనంలో కుళ్లిన మృతదేహం లభించిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగు చూసింది. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని నిస్సార్ హోటల్ వెనకవైపు ఆగి ఉన్న డీసీఎంలో దుర్వాసన వస్తోందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో అక్కడకు వెళ్లి చూడగా అందులో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. నాలుగు రోజుల క్రితం అతను మృతి చెందటంతో మృతదేహం కుళ్లిపోయింది. అతని వాలకం చూస్తుంటే అతను అడుక్కునే వ్యక్తిగా ఉన్నాడని, కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు.

ప్రకటన

తేది: 13-10-2023

నా క్లయింట్లు శ్రీమతి స్వప్న తివారి భర్త బాలాజీ ప్రసాద్ తివారి మరియు శ్రీమతి పూజ తివారి భర్త హనుమాన్ ప్రసాద్ తివారి వారు తదుపరి కొనుగోలుదారు ఆస్తి అనగా రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మండలం, వట్టినాగులపల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 35లోని విస్తీర్ణం ఎ. 3.15 గుంటలు మరియు సర్వే నం. 36లో విస్తీర్ణం ఎ. 3.15 గుంటలు, మొత్తం ఎ. 6.30 గుంటల విస్తీర్ణం గల భూమిని విభజించాలని కోరుతూ వారి తల్లి మరియు సోదరులు 1) శ్రీమతి ఉమ దూబె, 2) పవన్ ప్రసాద్ దూబె, 3) అమిత్ ప్రసాద్ దూబె మరియు 4) శ్రీ ఎ. రఘురామ్ పై ఎల్.బి.నగర్ వద్ద అడిషినల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి, రంగారెడ్డి జిల్లా వారి సమక్షంలో O.S. No. 698 ఆఫ్ 2023 లో ఒక దావా దాఖలు చేసారని మరియు సదరు దావాలో మూడవ పార్టీలకు పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుట నుండి ప్రతివాదులను నిరోధిస్తూ I.A. No. 1050 ఆఫ్ 2023 ను కూడా నా క్లయింట్లు దాఖలు చేస్తారని మరియు గౌరవనీయ న్యాయస్థానం వారు ఏ రూపంలోను పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుట నుండి పైన తెలిపిన సదరు ప్రతివాదులను నిరోధిస్తూ నా క్లయింట్ల పక్షాన మధ్యకాలీన నిషేధ ఉత్తర్వును మంజూరు చేసారని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అందువలన, పైన తెలిపిన సదరు ఆస్తిని కొనుగోలు చేయరాదని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు ఈ నోటీసును ఖాతరు చేయకుండా ఎవరైనా వ్యక్తులు ముందుకు కొనసాగితే వారు తమ స్వంత నష్టభయాలకు వారే బాధ్యులవుతారు మరియు సదరు అమ్మకం లావాదేవీ చెల్లనేరదు మరియు వారిపై తగిన సివిల్ మరియు క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేపట్టబడును.

Sd/- కె. చంద్రశేఖర్ రావు
అడ్వకేట్
#8-4-367/355, వినాయక్ రావు నగర్, బోరబండ, హైదరాబాద్-500018. ఫోన్: 9440048250

పెరిగిన ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

జంగ్ తెలంగాణ 2023

రాజేంద్రనగర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మల్లయ్య

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ బూత్‌లను రిటర్నింగ్ అధికారి మల్లయ్య అధికారులతో కలిసి శుక్రవారం తనిఖీలు చేశారు. పోలింగ్ బూత్‌లలో విద్యుత్, మంచినీరు, బాత్‌రూమ్‌లు తదితర కనీస సౌకర్యాలను పరిశీలించారు. బూత్‌ల వద్ద వికలాంగులకు ర్యాంప్‌లు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో మొత్తంలో 535 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. వీటిలో కొత్తగా 94 బూత్‌లను ప్రస్తుతం పెరిగిన ఓటర్లకు అనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చెక్ పోస్టుల పరిశీలన

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టులను శుక్రవారం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మల్లయ్య పరిశీలించారు. రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారులపై చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్టుల ద్వారా తనిఖీలు చేపడుతున్నారు. ప్రతి చెక్‌పోస్టులో ఓ పోలీసు అధికారి, నలుగురు సహాయ సిబ్బందిని నియమించారు. వీరు అనుమానం ఉన్న వాహనాలను ఆపి తనిఖీలు చేపడుతున్నారు. శుక్రవారం ఉదయం ఈ చెక్‌పోస్టులను తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి మల్లయ్య పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి మల్లయ్య



చెక్‌పోస్టు వద్ద నమోదు పుస్తకాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఓ

ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మను తయారు చేస్తున్న బాలికలు



బతుకమ్మ ఆటలు ఆడుతున్న బాలికలు

శంషాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ భవాని, అధ్యాపకులు సంగీత, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో శుక్రవారం విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి పాటలు పాడుతు, ఆటలు ఆడుతూ నిరసనలు తెలిపారు. 10 రోజులుగా నిరసనలు ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం మనసు కరగడం లేదని ప్రభుత్వం దిగివచ్చే విదంగా చూడాలని బతుకమ్మను వేడుకున్నారు.



అత్తాపూర్‌లోని ఎడిఫై వరల్డ్ స్కూల్‌లో..



కోడిగుడ్డు మాంసాహారం కాదు..శాఖాహారమే..

పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి రవీందర్‌రెడ్డి

ఏజీవర్సిటీ: కోడి గుడ్డు మాంసాహారం కాదని శాఖ ఆహారమే అని.. ఇందులో జీవకణం ఉండదు కాబట్టి దీనిని శాఖాహారంగానే భావించాలని పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పశువైద్య విశ్వవిద్యాలయంలో ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయం అధికారులు, ప్రొఫెసర్లు గుడ్డు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ కోడిగుడ్డుని ప్రతి రోజు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏకాంబరం, మహేందర్, మాధురీ, సాయిరెడ్డి, శ్రీలత, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీన్

ఈ బైక్ షోరూం ప్రారంభించిన హోం మంత్రి



అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్ పరిధిలోని నలందనగర్‌లో స్టార్ ఎంటర్ ప్రైజెస్ ఈ బైక్ షోరూమ్‌ను రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. నిర్వాహకులు అరవింద్, మంతటి నర్సింగ్ పాల్గొన్నారు.

పార్కు స్థలం కబ్జా

అత్తాపూర్: ఆఫీసర్స్ కాలనీలో పార్కు స్థలం కబ్జా అవుతోంది. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదునుగా భావిస్తున్న అక్రమార్కులు స్థలం కనిపిస్తే కబ్జా చేస్తున్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో గతంలో విశాలమైన పార్కు స్థలం ఉండేది. దక్షిణం వైపు రోడ్డు ఉంది. మిగతా వైపులా ప్రైవేటు స్థలాలున్నాయి. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో రోడ్డుపై వైపు వదిలేసిన దర్జాగా పార్కు స్థలాన్ని కబ్జా చేశారు. ఏ విధంగా రోడ్డు సైడ్ రక్షణ గోడను సైతం కూల్చివేశారు. దీంతో పాటు గేటును కూడా అక్రమార్కులు తొలగించారు. ప్రస్తుతం పార్కు ఒక చీలికగా మారింది. జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. కాగా ఆఫీసర్స్ కాలనీలోని పార్కు స్థలం విషయమై ప్లానింగ్ ఏసీపీ కృష్ణమోహన్‌ను వివరణ అడిగేందుకు పలుమార్లు ఫోన్‌లో ప్రయత్నించగా... ఆయన ఏ మాత్రం స్పందించలేదు.



ఎంజీఐటీలో ఏకలవ్య క్రీడలు ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి

మణికొండ: గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో అంతర్ ఇంజనీరింగ్ కళాశాలల క్రీడోత్సవం ఏకలవ్య-2023 క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డిల మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడల్లోను విద్యార్థులు రాణించాలన్నారు. ఈ క్రీడా పోటీలలో క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, త్రోబాల్‌లు ఉంటాయని, 50కి పైగా ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఇందులో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్‌లు డాక్టర్ యాదయ్య, హిమబిందు, రామకృష్ణాచారిలు పాల్గొన్నారు.

లగ్జరీ డిజైన్ ఫెస్టివల్ ప్రారంభం

మాదాపూర్: మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న లగ్జరీ డిజైన్ ఫెస్టివల్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ సెక్రటరీ జయేశ్‌రంజన్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఇంటీరియర్, లైఫ్‌స్టైల్ బ్రాండ్‌లు, డిజైనర్లు, ఆర్కిటెక్‌లు, ప్రాపర్టీ యజమానులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పింకి రెడ్డి, క్రెడాయి, జాతీయ సెక్రటరీ జి.రాంరెడ్డి, ఆర్కిటెక్ పొన్నిఆస్కార్, అలేఖ్య హోమ్స్ శ్రీనాథ కర్ర పాల్గొన్నారు.

సీబీఐటీలో ముగిసిన గూగుల్ క్లౌడ్ సదస్సు



గూగుల్ క్లౌడ్ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

మణికొండ: గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాలలో గత ఐదు రోజులుగా నిర్వహించిన గూగుల్ క్లౌడ్ జామ్ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీవీ నర్సింహులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనం, ఎదుగుదలకు రాబోయే రోజుల్లో ఇలాంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి రాదమణ దుగ్యాల, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ జి.షణ్ముఖరామ, డాక్టర్ టి. ప్రతిమ, విద్యార్థులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలను నరికి రోడ్డుపైనే వదిలేస్తున్నారు





హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై నరికి వేసిన చెట్ల కొమ్మలు

బండ్లగూడ: అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు అడ్డుగా వస్తున్నాయనే సాకుతో అధికారులు ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను నరికి వేస్తున్నారు. ఈ చెట్ల కొమ్మలను నరికి వేసి రహదారులపైనే వదిలి వేస్తున్నారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి ఇరువైపులతో పాటు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో చెట్ల కొమ్మల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ఈ నరికి వేసిన చెట్ల కొమ్మలను రోడ్లపైనే వదిలి వేయడంతో స్థానిక వాహనాదారులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



స్నాతకోత్సాహం

అపోలో హాస్పిటల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టర్ పట్టాను అందుకున్న పాల్మాకుల యువకుడు డాక్టర్ జై దీప్ సాయితో కుటుంబసభ్యులు



బతుకమ్మ ఉత్సవాలు



గచ్చిబౌలి: కొండాపూర్‌లోని సంస్కృతి హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. నరకాసుర వధను విద్యార్థుల కళ్లకు కట్టినట్లు చూపించారు. అనంతరం బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, డైరెక్టర్లు భవాని, భార్గవి, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, సుబ్బలక్ష్మీ పాల్గొన్నారు.

అలరించిన భరతనాట్య ప్రదర్శన



మాదాపూర్: చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని శిల్పారామం ప్రత్యేక అధికారి జి.కిషన్‌రావు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆలిండియా శారీమేళ, బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆయన అధికారులతో కలసి ప్రారంభించారు. పోచంపల్లి, మంగళగిరి, గద్వాల్, గొల్లభామ, మైసూర్ సిల్క్, ధర్మవరం, కలంకారి, కాశ్మీరి సిల్క్, పెయింటింగ్ చీరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా వర్ష ఆర్ట్స్ అకాడమీ గురువు స్మితామాధవ్, భార్గవి శిష్యబృందం భరతనాట్య ప్రదర్శన సందర్శకులను అలరించింది.

కార్వాన్‌లో హ్యాట్రిక్ విజయంపై మజ్లిస్ గురి

గోల్కొండ: కార్వాన్‌లో మజ్లిస్ హ్యాట్రిక్ విజయంపై గురిపెట్టింది. నగరంలో మజ్లిస్‌కు గట్టిపట్టున్న నియోజకవర్గాల్లో కార్వాన్ ఒకటి. ఎన్నికల ప్రకటన వెలువడక ముందు నుంచే ఆ పార్టీ కార్వాన్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ప్రతి నిత్యం పాదయాత్రలు చేస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. మజ్లిస్ చేసిన పనులను వివరిస్తూ మజ్లిస్ ప్రజల పార్టీ అంటూ ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కుల సంఘాల వారితో మజ్లిస్ వారు సమావేశాలు నిర్వహిస్తూ పకడ్బందీగా ఓటర్లపై తమ పట్టు జారకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ నియోజకవర్గంలో 1999 సంవత్సరం వరకు బీజేపీ గెలుస్తూ వచ్చింది. అప్పటి ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి మూడు దఫాలుగా కార్వాన్ నుంచి విజయం సాధించారు. 1999లో అప్పట్లో బీజేపీలో యువ నాయకుడిగా ఉన్న ఇప్పటి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అయితే అప్పట్లో ఆయన విజయం సాధించలేకపోయారు. ఆ ఎన్నికల తర్వాత వరుసగా మజ్లిస్ మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించింది. 4వ సారి కూడా ప్రస్తుత ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ గెలుపొంది గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆయన గెలిచారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన దాదాపు 48 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230